మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితాఇంద్రారెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహ్మద్ జహీర్, మహ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ సాదిక్, మహమ్మద్ రాజాక్, మహ్మద్ ఇర్ఫాన్, ఆఫ్రోజ్, ఫెరోజ్ తదితరులు ఉన్నారు.

– ఆర్కేపురం, డిసెంబర్ 10

ఎన్నికల్లో మీ కృషి మరువలేనిది

- అధికార పక్షమైనా.. ప్రతిపక్షమైనా.. ప్రజల పక్షానే ఉంటా..
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- ఆదిబట్లలో ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఆదిబట్ల, డిసెంబర్ 10 : ఎన్నికల సమయంలో మీరు చేసిన కృషి మరువలేనిదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం ఆదిబట్ల మున్సిపాలిటీ బొంగుళూరు కళ్లెం జంగారెడ్డి గార్డెన్‌లో మున్సిపాలిటీ అధ్యక్షుడు కొప్పు జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికార పక్షమైనా.. ప్రతి పక్షమైనా.. నిరంతరం ప్రజల పక్షానే ఉంటూ వారికి అందుబాటులో ఉంటానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు రాత్రనక, పగలనక తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ కృషి చేసిన నాయకులు, కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదన్నారు. అయితే ఫలితం మరోలా వచ్చిందని అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కచ్చితంగా ప్రజల పక్షాన పోరాటం చేద్దామన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి రూ. 2,931 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. ఈసారి గెలవనందుకు బాధపడాల్సిన అవసరం లేదని కార్యకర్తలు, నాయకులకు ధైర్యం చెప్పారు. ప్రజల సమస్యల కోసం పోరాడుదామన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

రైతుబంధు ఊసే లేదు..

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 9వ తేదీన రైతుబంధు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇచ్చి కొంటామని చెప్పారు. కానీ ఇప్పటివరకు ఆ ప్రస్తావనే లేదన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలని కోరారు.

కన్నీరు పెట్టిన యాచారం జడ్పీటీసీ జంగమ్మ

ఎన్నికల్లో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఓటమిని తట్టుకోలేక యాచారం జడ్పీటీసీ చిన్నోల జంగమ్మ కన్నీరు పెట్టుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు చేశాం.. కానీ ప్రజలు కాంగ్రెసోల్ల మాయ మాటలు నమ్మారని అన్నారు. చీమకు కూడా హాని చేయని మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఈ ఎన్నికల్లో ఓడిపోవడం ఈ నియోజక వర్గం ప్రజలు చేసుకున్న పాపమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చందయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, పట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, దండెం రాంరెడ్డి, జక్కా రాంరెడ్డి, ఎంపీపీలు కృపేశ్, నర్మద, బీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు చీరాల రమేశ్, కర్నాటి రమేశ్, చిలుకల బుగ్గరాములు, వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోండి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, డిసెంబర్ 10 : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమని, ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రస్తుతం ఉన్న ఆరోగ్యశ్రీ రూ.5లక్షల పరిమితిని రూ.10లక్షలకు పెంచారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీవో వెంకట మాధవరావు, డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, జడ్పీటీసీలు వెంకట్రాంరెడ్డి, విశాల పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహేశ్వరం, డిసెంబర్ 10: నేడు విద్యుత్ మరమ్మత్తుల్లో భాగంగా సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ చక్రపాణి తెలిపారు. నాగారం, పెండ్యాల, అమీర్‌పేట్, కోల్లపడకల్, గట్టుపల్లి గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 10 : ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం మండల కేంద్రంలో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో కేసీఆర్ కిట్టు, కంటి వెలుగు ద్వారా ఎంతో మందికి ఉపయోగపడిందని ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఎంపీపీలు సునితాఆంధ్యానాయక్, మందజ్యోతి, సహకార బ్యాంక్ చైర్మన్ మంచె పాండు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజూనాయక్, ఆర్డీవో సూరజ్ కుమార్, తహసీల్దార్ మహమూద్ అలీ, ఎంపీడీవో నర్సింహులు, తుక్కుగూడ కమిషనర్ వెంకట్రామ్ నాయకులు రఘుమారెడ్డి, కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, కాకి ఈశ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 10 : ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాం... చదువులమ్మ చెట్టు నీడన అంటూ... ఓ సినీ కవి రాసిన పాటను వారు నిజం చేశారు. సుమారు 18 ఏండ్ల తర్వాత వారందరూ ఒకచోట కలుసుకున్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-2006 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులంతా ఆదివారం కౌకుంట్లలోని జడ్పీహెచ్ఎస్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. మొత్తం 120 మంది విద్యార్థులకు 60 మంది హాజరయ్యారు. ముందు గా ఒకరివొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 18 ఏండ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమ్మేళనానికి హాజరైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సేవ చేసేందుకు ముందుకు రావాలి

ఆర్కేపురం, డిసెంబర్ 10 : ఉస్మానియా ఆస్పత్రి వద్ద ఆదివారం రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ ప్రొడ్యూసర్ గణపతిరెడ్డి, జబర్దస్త్ కమెడియన్ నాగి, సినీ నటి వినిషా నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా గణపతిరెడ్డి మాట్లాడుతూ.. నేడు ఎందరో అనాథలు, మతిస్థిమితం లేని అభాగ్యులు, మానసిక వికలాంగులు మన చుట్టూనే ఉన్నా చూసీ చూడనట్టు, పట్టీ పట్టనట్టుగా ఉంటూ మనకెందుకులే అని వ్యవహరించే మనుషులు ఉన్న నేటి ఈ సమాజంలో మానవ దృక్పథంతో అనాథలు, వృద్ధులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించడంతో పాటు అన్నదానం చేస్తున్న పెద్ది శంకర్ సేవలు మరువలేనివన్నారు. ప్రతి ఒక్కరూ పెద్ది శంకర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రకాశ్, శివ, చైతన్య, తిరుమల నాయుడు, నరేందర్, అప్పారావు, మధు, మని కుమార్, శ్రీనాథ్, శివ తదితరులు ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962